కర్నూలు | నంద్యాల
వార్త
3 ఫిబ్రవరి , 2025 సోమవారం పేజీలు 4

## ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి03, ప్రభాతవార్త;**
ఈనెల 5వ తేదీన వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఫీజు పోరు పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు అండగా వైఎస్సార్సీపీ నిలుస్తుందన్నారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుకు సంబంధించిన రూ.3 వేల కోట్లు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాడు విద్యార్థుల భవిష్యత్ లక్ష్యంగా జగనన్న పాలన విధానాలను అమలు చేశారన్నారు. నేడు సీఎం చంద్రబాబునాయుడు




హామీలను విస్మరిస్తూ విధానాలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌తో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. పేదల పక్షాన, పేదల సంక్షేమం, విద్యార్థుల భవిష్యత్ వైఎస్సార్సీపీ లక్ష్యమన్నారు. నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నవరత్నాల పథకాలకు మంగళం పాడారని, పథకాలన్నింటినీ నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి పథకాలకు, బాబు మంగళం పాడుతున్నారన్నారు. ఫీజుల పేరుతో విద్యార్థుల భవిష్యత్‌ను నాశనం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈనెల 5వ తేదీన తలపెట్టిన ఫీజు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థి లోకానికి మాజీ ఎమెవ్ల్యే పిలుపునిచ్చారు. పార్టీలు, విద్యార్థి సంఘాలకు అతీతంగా పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్సీపీ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, వైస్ చైర్మన‌న్‌నరసింహులు, కౌన్సిలర్లు ఫయాజ్‌అహ్మద్, రామలింగేశ్వరయాదవ్, బాలాజీ, రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు నారాయణ, రమేష్, రామాంజనేయులు, వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సు డ్రైవర్‌కు గుండెపోటు..!

**- డివైండర్‌ను ఢీ కొట్టి ఆగిపోయిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు**
**- మృతి చెందినట్లు తెలిపిన వైద్యులు**





**ఆలూరు రూరల్, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:**
ఆదోని నుండి బళ్లారికి వెలుతున్న మీనాక్షి ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ డ్రైవింగ్ చేస్తున్న సమయంలో గుండెపోటుకు గురయ్యాడు. దీంతో బస్సు డివైండర్‌ను ఢీకొట్టి అక్కడే నిలబడిపోయింది. దీన్ని గమనించిన ప్రయాణీకులు డ్రైవర్ హుసేన్ సాహెబ్(61)ను హుటాహుటినా స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు హుసేన్ సాహెబ్‌ను పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. అయితే గుండెపోటుకు గురైన డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడే ఉద్దేశ్యంతో బస్సును డివైండర్ ఢీకొట్టించడంతో బసు ్స ముందరి అద్దాలు పగిలిపోవడంతోపాటు అక్కడే ఆగిపోయేలా చేసి వారి ప్రాణాలు కాపాడారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు, ప్రాణనష్టం కాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# ఉపాధిలో.. ఇదేమి దోపిడి స్వామి..!

- గ్రూపుల వారీగా పనులు.. చేసేది కొంతమంది.. మస్టర్లలో వందల మంది నమోదు
- పని చేయకుండానే.. ఖాతాలలో డబ్బులు జమ.. భాగాలు పంచుకుంటున్న వైనం
- మేటిలు ఇష్టమొచ్చినట్లు హాజరు వేయడం.. టిఎలు, ఎఫ్ఏలు, అపరేటర్లు మస్టర్ల నమోదు
- నిధుల దుర్వినియోగమే తప్ప పేదలకు దక్కని ఉపాధి
- పనులు చేసే పోటోలు ఆన్‌లైన్‌లోనే.. ఎన్ని చర్యలు తీసుకున్నా.. కొత్త జిమ్మికులు






**మనిషి జీవితం క్షణక్షణ గండం నూరేళ్ల ఆయుష్ అన్న చందంగా సాగుతోంది. కూటి కోసం కోటి తిప్పలు పడుతున్న కడుపు నిండని పరిస్థితులు నెలకొన్నాయి. దినసరి ఖర్చులు చాంతాడు.. ఆదాయం పిసరంత అన్న చందంగా మారింది. గ్రామాలలో పనులు లేక బతుకుతెరువు కోసం ప్రజలు వలసల బాట పడుతున్నారు. రోజులు గడవని దీనస్థితిలో చేసేదేమి లేక పనుల కోసం వలసలు వెళ్ళుతున్నారు. పల్లెసీమల్లో వలసలను నివారించడం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధిహామీ పథకంలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి. ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవకతవకలు, దోపిడిపై.. ప్రభాతవార్త కథనం.**

**ప్యాపిలి పిబ్రవరి2ప్రభాతవార్త:**
నంద్యాల జిల్లాలో అతి పెద్ద మండలంగా పేరొందిన ప్యాపిలి మండలంలో 53 గ్రామాలు ఉన్నాయి. గ్రామాలలో వలసల నివారణ కోసం అమలు చేస్తున్న ఉపాధి పనులు ప్రజలను వలసలు వెళ్లకుండ నివారించలేక పోతున్నాయి. గ్రామాలలో ప్రజలు ఉపాధిని కల్పించాల్సిన ఎన్‌ఆర్‌జిఎస్ పథకం అక్రమార్కుల పాలిట కల్పవృక్షంలా మారిందని చెప్పవచ్చు. మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులలో అవకతవకలు, నిధుల దుర్వినియోగం జోరుగా సాగుతోంది. పనులు వచ్చేది తక్కువ ..మస్టర్లలో మాత్రం అధికంగా మేటిలు మస్టర్లలో నమోదు చేసి దోపిడి పర్వాలకు తెరతీస్తున్నారు. ఉపాధి పనులకు హాజరు కాని వారి పేర్లను మస్టర్‌లో నమోదు చేసి నిధులను స్వాహ చేస్తున్నారు. పనులకు రాని వారి ఖాతాలకు డబ్బులు జమ చేయడం అందులో భాగం తీసుకోవడాన్ని అనవాయితీగా మార్చుకున్నారు. మేటిలు తీసుకుని వచ్చిన మస్టర్లను టెక్నికల్ అసిసె ంట్లు, పీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ అపరేటర్‌లు ఆన్‌లైన్‌లో నమోదు చేసి తలాపాపం తిలా పిడికెడు అన్న విధంగా అక్రమాలలో పాలు పంచుకుని జేబులను నింపుకుంటున్నారనే విమర్శలు మెండుగా ఉన్నాయి. ఎన్‌ఆర్‌జిఎస్ పథకం అమలులో మధ్యవర్తులే హవా కోనసాగిస్తూ పైసలిచ్చిన వారికే ప్రాధాన్యత కల్పిస్తున్నారనే అపవాదులు ఉన్నాయి. ఉపాధి హామీ పథకం కింద కోత్త పనులు చేయకుండ గతంలో చేసిన పాతపనులనే చేస్తున్నారని గ్రామాల రైతులు వాపోతున్నారు. కంప్యూటర్‌లో ఎటువంటి తప్పులు జరగకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికి దానికి సులభంగా విరుగుడును కనిపెడుతున్నారు. ఉపాధి పనులు చేస్తున ్న పోటోలు ఆన్‌లైన్‌లో మాత్రమే కనిపిస్తాయే తప్ప పనుల వద్ద కనిపించవనే చమత్కారాలు వినిపిస్తున్నాయి. మస్టర్లలో అధికంగా పేర్లు ఏవిధంగా నమోదు అవుతున్నాయో తెలియదు..పని చేయని వారి ఖాతాలకు మాత్రం డబ్బులు జమ అవుతున్నాయని వాపోతున్నారు. ఉపాది హామీ పథకం పనులను పర్యవేక్షించాల్సిన ఏపివోలు మాత్రం సమావేశాలకు పరిమితంగా మారుతున్నారని, అధికారులు కూడ ఉపాధి దోపిడికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉపాధి పనులు చేసే వారికి కూలీ డబ్బులు అందాలని, పనులు చేయకుండనే డబ్బులను తీసుకుంటున్న వారిని గుర్తించి రికవరి చేయాలని ప్రజలు కోరారు. ఇదే తరహాలో ఎన్‌ఆర్‌జిఎస్ పథకం కోనసాగితే వేలకోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం మారడంతో పాటు పథకం లక్ష్యం నీరుగారిపోతుందని చెప్పుతున్నారు. ఇప్పటికైన పాలకులు స్పందించి ఉపాధిలో జరుగుతున్న అక్రమాలు, అవినీతిపై విచారించి నిధుల దుర్వినియోగాన్ని అరికడతారని ఆశిద్దాం.

## గోసేవ చేస్తే ఎంతో మేలు జరుగుతుంది

**- గాయత్రి గోశాల అభివృద్ధికి కృషి చేస్తా**
**- రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్తః**
గోసేవ చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగర శివారులోని డోన్ రోడ్డులో గాయత్రి గోసే సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాయత్రి గోశాలలో వేయ్యి గోవులు దాటిన సందర్భంగా దాతలకు సత్కారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని గోమాత దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు గోసేవ చేయాలన్నారు. గోశాలను ఏర్పాటు చేసినప్పటి నుండి నేటి వరకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదన్నారు. దాతలను సత్కరించాలన్న ఎంతో మంచిదన్నారు. గోసేవ చేయడం వల్ల తన జీవితంలో ఎంతో మేలు జరిగిందని మంత్రి తెలిపారు. అవసరమైతే గోశాలలో గుడి కట్టించేందుకు ఆలోచించాలని ఇదివరకే నిర్వాహకులకు చెప్పినట్లు మంత్రి తెలిపారు. గోశాల అభివృద్ధికి ప్రభుత్వం తరుపున సహకారం అందించేందుకు కృషిచేస్తానన్నారు. అనంతరం దాతలను మంత్రి సత్కరించారు. ఈకార్యక్రమంలో టీజీ శివరాజ్, గోశాల అధ్యక్షుడు జగదీష్ గుప్తా, ఇల్లూరు లక్ష్మయ్య, విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సప్తనదుల సంగమం, కొలనుభారతి క్షేత్రంలో డిఎస్పీ దంపతులు

**: వసంత పంచమి వేడుకల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై చొరవ**
**: సంగమేశ్వరం స్వామి ఆలయాని సందర్శించిన డిఎస్పీ దంపతులు**
**: కొలనుభారతి క్షేత్రంలో ప్రత్యేక పూజలు అమ్మవారి ఆశీస్సులు**



**ఆత్మకూరు, ఫిబ్రవరి02, ప్రభాతవార్త:**
సప్తనదుల సంగమేశ్వరం ఆలయంలో ఆదివారం డిఎస్పీ ఆర్.రామాంజి నాయక్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర ్యంలో సప్తనదిలో ఆలయ శిఖరాని సందర్శించేందుకు ప్రత్యేక బోటులో డిఎస్పీ దంపతులు అక్కడికి చేరుకోని ఆలయ శిఖరానికి పూజలు నిర్వహించుకోని మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్రంలో చదువుల సరస్వతి పుణ్యక్షేత్రం కొలనుభారతిలో వసంత పంచమి వేడుకల సందర్భంగా డిఎస్పీ దంపతులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ఆలయంలో విశిష్టమైన పూజలను నిర్వహించారు. అనంతరం వసంతిపంచమి సందర్భంగా కొలనుభారతి క్షేత్రానికి వచ్చే భక్తాదులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా డిఎస్పీ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. ముందుగా తెల్లవారు జాము నుంచే పోలీసు బందోబస్తూ నడుమన అమ్మవారి వసంత పంచమి వేడుకలను చేపట్టారు. చదువుల తల్లి సరస్వతి ఆలయంలో చిన్నారులు ఎంతో మంది అక్కడికి చేరుకోని తమ మొక్కులు చెల్లించుకున్నారు. సప్తనదుల సంగమేశ్వరం ఆలయంలో ఇప్పుడిప్పుడే బయటపడుతున్న సంగమేశ్వర ఆలయాని సందర్శించి డిఎస్పీ దంపతులు కృష్ణనది జలాలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ దేవుని ఆశీస్సులతో పాటు చదువుల తల్లి సరస్వతి అమ్మవారి వసంత పంచమి వేడుకలో పాల్గోని విది నిర్వహణలో ముందుకు వెళ్లారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిస్కార వేదిక

**నంద్యాల, పిబ్రవరి, 2, ప్రభాతవార్తప్రతినిధి**



ఈ నెల 3వ తేదిన అంటే నేడు నంద్యాట పట్టణంలోని కలెక్టరేట్ లోని పిజిఆర్‌యస్ హాలులో ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు గనియా. రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిస్కారానిక ప్రజల నుంచి అర్జిలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ స్టిస్టం (పిజిఆర్‌యస్) ద్వారా చేపట్టన్నుట్లు అమె తెలిపారు. ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించే పబ్లిక్ గ్రీవియన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమానికి ఉదయం 9.30నిమిషాలకు జిల్లాఅదికారులు అందరు హాజరు కావాలని అమె చెప్పారు. అలాగే ఈకార్యక్రమం జిల్లా కేంద్రములోనే కాకుండా డివిజన్ కేంద్రాలు, అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో అన్ని మండల కేంద్రాలో నిర్వహించడము జరుగుతుందని అమె స్పష్టము చేశారు.

## వైభవంగా.. వసంతపంచమి వేడుకలు

**- కొలనుభారతి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు..**







**కొత్తపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్తః**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంలో ఆదివారం వసంతపంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో ఏకైక సరస్వతీ క్షేత్రం కొలనుభారతి క్షే త్రం కావడంతో ఇతర జిల్లాల నుంచి వచ్చిన భక్తుల కోలాహాలం నడుమ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనవాయితీగా తెల్లవారు జామున బ్రహ్మ మూహుర్తంలో శ్రీశైల దేవస్థానం నుంచి పట్టువస్త్రాలు తెచ్చిన శ్రీశైల ఆలయ సిబ్బందికి ఎమ్మెల్యే జయసూర్య, ఆర్డీఓ నాగజ్యోతి, దేవాదాయశాఖ అసిస్ ్టంట్ కమిషనర్ మోహన్, ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి వారి చేతుల మీదుగా అమ్మవారికి పట్టువస్త్ర ్తాలు అందించడంతో సరస్వతీదేవి పుట్టిన రోజు వేడుకలు ప్రారంభం అయ్యాయి. అమ్మవారిని సరస్వతీదేవి అలంకరణలో అలంకరించి ఛారుగోషిని నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మహామంగళహారతి నిర్వహించాక అక్షరాభ్యాసాలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 9.14 గంటలకు వసంతపంచమి ప్రారంభం అవడంతో ఉదయం 11 గంటల నుంచి భక్తుల రద్దీ పెరిగింది. ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించుకున్నారు. కొలనుభారతిలోని ఆర్యవైశ్య అన్నదాన సత్రం కొలనుభారతి అవరణం శివపురం సమీపంలో కాశీరెడ్డి నాయన ఆశ్రమంలో భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించారు. శ్రీరాజరాజేశ్వరీ పాఠశాల విద్యార్థులు భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వాలంటీర్లుగా దేవుని సేవలో పాల్గొన్నారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో వుంచుకొని పోలీస్ సిబ ్బంది కొలనుభారతి ఆలయానికి కిలోమీటరు దూరంలో శివపురం గూడెం వద్ద ఆటోలు, కార్లు, వివిధ రకాల వాహనాలు నిలిపివేశారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా భక్తులు సులభంగా కొలనుభారతి క్షేత్రానికి చేరుకున్నారు.

**కొలనుభారతి క్షేత్రాన్ని దర్శించుకున్న ప్రముఖులుః**
నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తన కూమారుడు వీర నాగిరెడ్డికి అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించి అమ్మవారికి విశేషపూజలు నిర్వహించారు. రాష్ట్ర సివిల్ సప్లయి డైరెక్టర్ మహేష్ నాయుడు స్థానిక టిడిపి నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకునా ్నరు. కాకనూరు పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతీ స్వామి అమ ్మవారిని దర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు, అడిషనల్ ఎస్పీ యుగంధర్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు.

# నష్టాల బాటలో.. టమోటో రైతన్న..!

- పెట్టు బడులు రాని వైనం...
- మార్కెట్‌లో బాక్స్ ధర రూ.100,
- అమ్మకం జరపడం,రావాణాకు బాక్సు రూ.40 ఖర్చు...
- అప్పుల పాలవుతున్న టమోటా రైతులు...



**గోనెగండ్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**
గత కొన్ని రోజులుగా టమోటా రైతు పరిస్థితి దయనీయంగా మారింది. కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో రైతు దిగాలు చెందుతున్నాడు. ప్రస్తుతం ధరలు ఇలాగే కొనసాగితే పెట్టుబడులు కూడా చేతికి అందక అప్పులు పాలుకవాల్సి వస్తు ందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈఏడాది ఎంతో ఆశతో రైతులు టమోటా సాగుచేశారు. సాగు ప్రారంభంలో ధరలు బాగా ఉండటంతో కంటికి రెప్పలా పంటను కాపాడుకున్నారు. పంట చేతికి అందే సమయానికి ధరలు పూర్తిగా పడిపోయాయి. ఎమ్మిగనూరు మార్కెట్‌లో 25కేజీల బాక్స్ ధర రూ.100 నుంచి రూ.120లోపే పలుకుతుంది. దీంతో రవాణా ఖర్చులు, పెట్టుబాడులు కూడా చేతికి అందే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు. గోనెగండ్ల నుంచి ఎమ్మిగనూరుకు బాక్స్‌కు రూ.20ఆటో చార్జి, మార్కెట్ దగ్గర హమాలీ కూలీ, కమీషన్ అంతా కలిపి బాక్స్‌కు మరో రూ.20లు పడుతుంది. మొత్తం ఒక బాక్స్‌కు రూ.40పోగా రైతు చేతికి బాక్స్ అమ్మితే రూ.60 చేతికి అందుతుంది. కూలీలు, పెట్టుబడికి అప్పులు కోయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు..

**పెట్టుబడి కూడా రావడం లేదు. మాబాషా రైతు గోనెగండ్ల.**
తనకున్న ఐదున్నర ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశాడు. ఇప్పటి వరకు రూ.3లక్షలపైగా పెట్టుబడి అయింది. అయితే ధర అమాంతంగా పడిపోయింది. మార్కెట్‌లో బాక్స్ రూ.100 నుంచి రూ.120లోపే పలుకుతుంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక అప్పుల పాలు కావాల్సి వసు ్తందని ఆవేదన చెందుతున్నాడు. టమోటా పంట సాగు చేసి రూ.లక్షల్లో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం అదుకోవాలని రైతు శివన్న కోరారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లకు కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ రౌడీషీటర్లు గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రౌడీషీటర్ల పై నిరంతరం నిఘా ఉంటుందని మరియు రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, క్రమం తప్పకుండా కౌన్సిలింగ్‌కు పిలిచిన వెంటనే రావాలని ఆయన సూచించారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ కంకణధారణ

**: శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాలు ప్రారంభం**
**: ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్.**



**ప్రభాతవార్త ఫిబ్రవరి 2, హోళగుంద :**
శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ కంకణధారణ అంకురార్పణ జరుగుతాయని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, ఆలయ కమిటీ నిర్వాహకులు శివనగౌడ్, రాజాసిద్ధార్ధ గౌడు, నేతృత్వంలో ఏడు రోజుల పాటు వేడుకలు నిర్వహిం చనున్నారు. ఉత్సవాల నేపథ్యంలో రాజగోపురాలు, మహాప్రాకారం, తేరు బజారును శుభ్రపరిచి, విద్యుద్దీపాలతో అలంకరించనున్నారు. ఇందులో భాగంగానే వేదమంత్రాల మధ్య శ్రీ సిద్దేశ్వర ఆలయంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు మరియు వారి కుటుంబం మేళతాళాలతో కంకణ ధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 5వ తేదీన నంది ఉత్సవము, 6వ తేదీన గజోత్సవము, 7న మహారథోత్సవము, 8వ తేదీన లంకా దహనము 9వ తేదీన వసంతోత్సవ కార్యక్రమాలతో రథోత్సవ ఉత్సవాలు ముగియనున్నాయని ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# టీడీపీలోకి కొత్తకోటకు. లైన్ క్లియర్..!

- స్థానిక పోరులోనూ.. పసుపు జెండాను రెప రెపలాడేంచేందుకే వ్యూహం..!!
- పావులు కదుపుతున్న అధిష్టానం
- రేపో.. మాపో..పిలుపు రానున్నడంతో శ్రేణుల్లో జోష్
- స్వాగతిస్తున్న శ్రేణులు ..



**కోడుమూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాలల్లో అత్యంత కీలకమైన నేత, కర్నూలు జిల్లాలో పాటు కోడు మూరు నియోజ కవర్గంలో తనకుం టూ సుస్థిర స్థానం, సడలని క్యాడర్. సన్నగిల్లని నాయకత్వం. రాజ కీయ వ్యూహ,ప్రతి వ్యూహాలపై ఎప్పటి కప్పుడు చక్రం తిప్పుతూ రాజకీయ చతురత ప్రదర్శించ కలిగిన నేత మాజీ అలంపూర్ శాసన సభ్యులు,సినియర్ రాజకీయ నేత కొత్తకోట ప్రకాష్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి త్వరలో ఆగమనం చేయనున్నట్లు అధికార పార్టీల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. మరో ఏడాదిలో ప్రారంభమయ్యే స్థానిక సంస్థల ఎన్నికలల్లో కూడా నియోజకవర్గంలో మరో సారి పచ్చజెండా రెపరెపలాడించాలనే లక్ష్య సాధనతో రాష్ట్ర అధిష్టానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదిశగానే అధిష్టానం పావుకదుపుతున్నట్లు ఆ పార్టీలో జోరుగా ప్రచారం సాగుతున్న విషయంపై ఆ పార్టీకి చెందిన నాయకులను అడిగే ప్రశ్నలకు అవుననే సమాధానం రావడంతో ఆ నేత చేరిక దాదాపుగా ఖరారు అయిందనేది సర్వత్రావ్యక్తం అవుతోంది.

**దిగ్గజాలతో. ఆ నేత రాజకీయాలు కీలకం:** గత నలభై ఏళ్ల రాజకీయ అనుభవంతో సాగిన రాజకీయ ప్రస్తానంలో ఎందరో దిగ్గజ అధినేతలతో గుర్తింపు పొందిన వారున్నారంటే కర్నూలు జిల్లాల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి తరువాత కొత్త ప్రకాష్‌రెడ్డికే చెల్లుబాటు అవుతుందనే. చెప్పాలి. ఆ నేత జాతీయ కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకంగా ఉండడమే గాక ఉమ్మడి రాష్ట్రాలు కలిసి ఉన్న రోజుల్లో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేయడమే గాక ఆనాటి రాజకీయాలల్లో ఉన్న దిగ్గజాలైన దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ, మాజీ ముఖ్యమంత్రులు కోట్ల విజయభాస్కరారెడ్డి,వై.ఎస్ రాజశేఖరరెడ్డి,నెదురుమల్లి జనార్ధన్‌రెడ్డిలే గాక మరెందరో అధినాయకత్వ నీడన రాజకీయ పఠనం సాగించి ఆ దిగ్గజాలకు భవిష్యత్ రాజకీయారంగ్రేట్‌కు ధీటైన నేతగా గుర్తింపు సాధించుకో వడంతో పాటు ఆ నాటి ప్రతిపక్ష రాజకీయ పార్టీల అధినేతల ఎత్తులకు పై ఎత్తుల వేయడంలో ఆ నేతకే సాధ్యం అనిపించుకునే రేంజ్‌లో రాజకీయాలు చేసిన గుర్తింపు ఆ నేతకే దక్కిందనే విషయాలు గుర్తుకు వస్తాయి..

**ఎన్టీఆర్ హయంలో. కూడా అద్దం పట్టిన రాజకీయాలు :** ఎంతటి వారికైనా ఎదోక సమయంలో అక్కడి వారిక్కడ.. ఇక్కడి వారు అక్కడ అన్న చందాన రాజకీయ మార్పులు జరగడం సహజమనే చెప్పుకోవాల్సిందే. అలాంటి రాజకీయ మార్పులు కొత్తకోట ప్రకాష్‌రెడ్డికి కూడా తప్పలేదు. ఆ మార్పు రాజకీయాల కారణంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు హయంలో అడుగుపెట్టి తన రాజకీయ అనుభవాలాధరంగా ప్రత్యక్ష ఎన్నికల్లో రానించి అలంపూరు శాసన సభ స్థానను నుంచి గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టిన చరిత్రను మరువరానిది. తెలుగుదేశం పార్టీలో కూడా కీలక నేతలైన ప్రస్తుత కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఉన్న రాజకీయ సన్నిహిత సంబందాలు మరువలేనివిగా ఉన్నాయనే చెప్పాలి. ఇలా రాజకీయ జీవితంలో అంచలంచెలుగా ఎదగడంతో పాటు ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ కొత్తకోట అంటే ఒక మార్క్ గా సాగుతూ వచ్చిన విషయం అందరికీ విదితమే. ఇలా ఆ నేత రాజకీయ ప్రస్తానం ఒక శాసనంలా మారాయని అద్దపడుతున్నాయి. **కూటమి పాలనలో కొత్తకోట ఆగమనాన్ని కోరుతున్న కోడుమూరు టీడీపీ శ్రేణులు :** రాష్ట్రంలో కూటమి పాలన వచ్చి ఏడు నెలల కాలం దాటుతున్నా. కోడుమూరు నియోజకవర్గంలో పాలన పరంగా కానీ, పార్టీల్లో కానీ ఎలాంటి కదలికలు కానరావడం లేదనేది సర్వత్రావ్యక్తం అవుతోంది. గత నలభైఏళ్ల కలను సాకారం చేసుకున్నామనే తృప్తి తప్ప .. ఆ జోష్ పార్టీ శ్రేణుల్లో కానరావడం లేదనేది కూడా స్పష్టం అవుతోంది. పాలనా విషయానికొస్తే ఇంత వరకు నియోజకవర్గంలోని కోడుమూరు,సి.బెళగల్,గూడూరు,కర్నూలు మండలాల్లో పనిచేసే అధికారులతో నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో ఇంత వరకు ఒక్క సారి కూడా సమీక్షలు నిర్వహించిన దాఖల్లాలేవనే చెప్పాలి. అంతే గాక ఆయా మండలాల్లో ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశాలకు కూటమి పాలకుల జాడలు లేవనే చెప్పాలి. పాలకుల కదలికలు లేక పోవడం వల్ల నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన సబ్‌డివిజన్ కార్యాలయాలను కొంత మంది అధికారులు అడిగే వారు లేమనే ధీమాతోనేమో. కర్నూలుకు మార్చుకున్న పరిస్థితులు ఏర్పడడం గమనార్హం. ఇలా పాలకుల పర్యవేక్షణలు లేక పోవడం వల్లే ఇక్కడ పనిచేసే అధికారులు విధులను సరిగా నిర్వర్తించడం లేదనే ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. పాలనా పరిస్థితి ఇలా.. ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా నామినేటేడ్ పదువుల ప్రక్రియలు జరుగుతున్నా ఆ పదవుల పంపకాలు కోడుమూరు నియోజకవర్గంలో వూస్సేలేదనే విషయంపై పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనే పరిస్థితులు ఉన్నాయనేది తెలుస్తోంది. సుధీర్గ కాలం తరువాత కోడుమూరు అసెంబ్లీ గడ్డపై పచ్చజెండా ఎగిరించికున్నా.. శ్రేణులంతా తమకుంటూ ఒక గుర్తింపు రావాలంటే పార్టీలో చిన్న పాటి పదువులైనా.. నియోజకవర్గ స్థాయి కాక పోయినా, కనీసం మండల స్థాయిలో ఉండే నామినేటెడ్ పదవులైనా దక్కించుకోవాలనే ఆశలతో శ్రేణులు ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే .. ఇలా పదువుల కోసం ఆశపడే శ్రేణుల గోడును ఆలకించే నేత పలకరింపు కోసం ఎదురుచూస్తున్న సందర్భాలు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా నియోజకవర్గంలోని ఆయా మండల్లాల్లో ఒక స్థాయి క్యాడర్ ఉన్న టీడీపీ శ్రేణులు తమకెల్లాంటి పదువులపై వ్యామోహాలు ఆశలు లేవని, పార్టీలో తామున్నామనే గుర్తింపు కలుగడం లేదనే విషయంపై శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొనడం శోచనీయం. ఇలాంటి సంక్లిష్ట రాజకీయ పరిస్థితులల్లో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో తెరపైకి సినియర్ రాజకీయ నేత, అలంపూర్ మాజీ శాసన సభ్యులు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి టీడీపీలోకి ఆగమనం చేస్తున్నారే విషయాలు జోరుగా ప్రచారాలు సాగుతున్న విషయం తెలిసిందే. ఆ నేత పార్టీలో చేరికపై అధిష్టానం నుంచి నేడో.. రేపో పిలుపు రానున్నాయనే సంకేతాలు తెరపైకి రావడంతో ఇక్కడి టీడీపీ శ్రేణులు స్వాగితిస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఎమైన నియోజకవర్గంలో కూటమి పాలనతో అభివృద్ధిని కోరుతున్న ప్రజలకు ఆ దిశగా పాలకులు అడుగులు వేసి అభివృద్ధికి బాటలు వేయాల్సిన అవసరం ఎంతైన ఉంది.

## గమనిక -సర్ పోటోతో వాండండి

### మోడీ మాటు, అర్థిక మంత్రి మోసం పేదల పాలిట శాపంగా బర్జెట్



**నంద్యాల, పిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బర్జెట్ పేదల పాలిటగుది బండలా ఉందని మోడీ మాటలు, అర్థిక మంత్రి మోసం పేదల ప్రజల పాలిట బర్జెట్ శాపంగా మారిందని బనగానపల్లె కాంగ్రెస్ పార్టి ఇంచార్జి బాలుయాదవ్ అరోపించారు. అదివారము అయన విలేకర్లతో మాట్లాడుతూ పార్లమెంటులో అర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేషపెట్టిన 2025-2026 బర్జెట్ కార్పొరేట్ అనుకూల బర్జెట్‌గా రైతు వ్యతిరేక బర్జెట్‌గా ఉందని అరోపించారు. అమె ప్రవేషపెట్టిన బర్జెట్‌లో మద్దత్తు ధరలు రుణమాఫీ, ప్రస్తావన లేదని పంటల బీమాకు నిదులు కేటాయింపు లేక పోవడము రైతులను నిరాశ పరచిందన్నారు. అన్ని రంగాలకు నిదులు కేటాయిస్తున్నట్లు ప్రకటించిన ఎరువుల సబ్సిడీకి నిదులు కేటాయింపు లేక పోవడము ప్రభుత్వం అందిస్తున్న ప్రదానమంత్రి ఫసల్ భీమాకు నిదులు కేటాయింపు కోత పెట్టడము వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి విభజన చట్టంలో చెప్పిన విదముగా నిదులు కేటాయింపు లేకపోవడము ప్రదానంగా నంద్యాల జిల్లా కర్నూలుజిల్లా కడప జిల్లా,అనంతపురము జిల్లాకు హార్టికల్చం హబ్‌కు నిదులు కేటాయింపులు లేవు. డ్రిప్ స్పింకర్లు వ్యవసాయ ఉపకరణలపై జియస్‌టి తగ్గించలేదు. పంట రుణాలు కిసాన్ క్రెడిట కార్డుల ద్వారాఇచ్చే పంట రుణాలు రూ 3లక్షల నుండి రూ 5లక్షలు పెంచుతునా ్నం అని చెప్పిన రైతులకు ప్రయోజనము ఉండదు ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి మాటలు తృణద్వాన్యాలను ప్రోత్సహిస్తాం ప్రాదాన్యత కల్పిస్తామని చెప్పడము గోడౌన్స్ నిర్మించడానికి నిదులు కేటాయిస్తామని చెబుతునే ప్రదాన మంత్రి కిసాన్ సన్మాన్ నిదికి నిదులు కోతపెట్టడము అంటే రైతులకు ఏ మాత్రం అదుకునే పరిస్థితిలో ఈ బర్జెట్ లేదన్నారు. కావున ఏదైతే 500 రైత సంఘాల కోరుతున్న విదముగా సి2=50అదారముగా మద్దత్తు ధరల చట్టం రుణమాఫీ చటగ్టం చేయాలి పంటల పెట్టుబడి ఖర్చులు తగించుట ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పియం కిసాన్ పంటల బీమా ను సవరణ చేసి ఉచిత పంటల భీమా అమలు చేసి రైతులను అదుకోవడానికి ప్రవేషపెట్టిన బర్జెట్లో సవరణ చేసి ప్రదానమంత్రి కిసాన్ సన్మాన్ నిది కింద వస్తున్న రూ 6000కనీసమఏకరాకురూ 10000 అలాగు 10ఎకరాల వరకు ఇచ్చే విదముగా బర్జెట్ సవరించి రైతులను అదుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేషపెట్టిన బర్జెట్లఓ నిదులు కేటాయింపు లేక పోవడముపై రాష్ట్ర ప్రభుత్వం కూడా నిదులు కేటాయింపు లేక పోవడమునపట్ట కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండు చేశారు.

## డబ్బులే పరమార్థము కాదు-వైద్య వృత్తిలో


### పేదలకుఉచితంగా సేవచేయాలి





**నంద్యాల,పిబ్రవరి 2,ప్రభాత వార్తప్రతినిధి:** ఈ సృష్టిలో వైద్యులు భగవంతునితో సమానము అంటారు అలాంటి వైద్య వృత్తిని భగవంతుడు మనకు ప్రసాదించినందుకు డబ్బులే పరమార్థము కాకుండా వీలు దొరికినప్పుడల్లా పేదలకు ఉచితంగా వైద్యము అందిస్తే అ వైద్య వృత్తి న్యాయం చేసిన వారమౌతామని డాక్టరు సంజీవ, డాక్టరు శ్యామల, డాక్టరు మాబుసుబాన్‌లు అన్నారు. అదివారము నంద్యాల జిల్లా శిరువెల్ల మండల పరిదిలోని మహదేవపురము గ్రామంలో నంద్యాల శ్యామల మల్లీస్పెషలిస్టు హస్పటల్, శ్యామల చారిటబుల్ ట్రస్టు అద్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరము ముగ్గురు డాక్టర్లు మాబుసుబాన్ అర్థోపెడిక్ సంబందించి డాక్టరు సంజీవ. జనరల్ సర్జన్‌కు సంబందించి అలాగే డాక్టరు శ్యామల స్త్రీలకు సంబందించి గైనకాలజిస్టులు కలిసి మహదేవపురము గ్రామంలో పేదల ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు ఈశిబిరము దాదాపు 1000మంది పరీక్షలు చేశారు. ఒక్క మహదేవపురము నుండే కాకుంగడా చుట్టు పక్కల ఉన్న కోటకొండ ఇతర గ్రామాల నుండి ప్రజలు బారీ సంఖ్యలో తరలి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా నేటి సమాజములో నూటికి 95శాతము మందికి ఘుగరు, బిసి, హెచ్‌బి ఉన్న వారే ఉన్నారు. అలాంటి వారికి సుమారు 500మందికి పరీక్షలు చేసి మందులను కూడా ఉచితంగా అందించారు. అలాగే 50సంవత్సరము దాటితే చాలు మోకాళ్ల నొప్పులు, జాయంటు నోప్పులు, ఇతర నొప్పుల తో చాలా మంది బాదపడుతున్నారు. అలాంటి వారికి దాదాపు 190మంది డాక్టరు మాబుసుబాన్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందును అందించారు. అలాగే డాక్టరు శ్యామల స్త్రీలకు పరీక్షలు చేశారు. గర్భిణీ స్త్రీలకు, ,ప్రెగ్నెన్సీ, సమయంలో రక్తహీనత వల్ల వచ్చే సమస్యలు ,సంతానలేమి, ఇతర స్త్రీలకు సంబందించిన వ్యాదులతో బాదపడే వారికి పరీక్షలు చేశారు ఈసందర్భముగా వారు మాట్లాడుతూ దేవుడు మాకు వైద్యం చేయడానిక అవకాశము ఇచ్చాడని దీనిని డబ్బులే పరమార్థముగా కుకుండా పేదలకు గ్రామాలో ఉచితంగా సేవ చేయాలనే తలంపుతో ఈ శ్యామల చార్టబుల్ ట్రస్టును స్థాపించి ఏటా గ్రామాల్లో వీలు దొరికినప్పుడు ఇలా ఉచితంగా వైద్యము అందిస్తున్నామని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందించిస్తున్న యన్‌టిఅర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు శ్యామల మల్టీ స్పెషాలిటి హస్పటల్ నందు చేయడము జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజేష్‌గౌడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ నరహరి గుడపోగుల నరసింహామోష,రామకృష్ణ, నరహరి, అదాం, హరిష్‌చంద్ర,నర్సమ్మ, మొదలగు వారు పాల్గొన్నారు.

## డివియంసి మెంబరు ఘనంగా సన్మానము



**కోవెలకుంట్ల, పిబ్రవరి 2,ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టి తరుపున డివియంసి మెంబరు అయినప బోదనము బాలనాగన్న ప్రజా సంఘాలు అన్ని కలిపి ఘనంగా సన్మానించారు. కోవెలకుంట్ల మండలంలోని బీమునిపాడు గ్రామానికి చెందిన బోదనం బాలనాగన్నకు ఇటీవలే పార్టి తరుపున డివియంసిపదవిని రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి కృషితో ఇవ్వడము జరిగింది. దీనితో అదివారము బాలనాగన్నను ప్రజా సంఘాలన్నీ కలిపి ఘనంగీగ సత్కరించారు. ఈసందర్భముగా బిసికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజేపి అదికారా ప్రతినిధిఅప్పపోగు వెంకటసుబ్బయ్య, రాయలసీమ స్టూడెంట యూనియన్ లీడరు బందెల ఓబులేసు, సిపియం నాయకులు సుదాకరు, బిజేపి సీనియర్ లీడరు లింగన్న, వడ్డె సుబ్బరాయుడు, బౌద్ధ సంఘం జిల్లా అద్యక్షలు ఓబయ్య, గుల్లదుర్తి గంగన్న, కత్తి ఓబులేసు, బాలయ్య, పెద్దయ్య, కలుగొట్ల దస్తగిరి, రాజు, అరనంద్‌బాబు, శ్రీనివాసులు.గుండెగాల్ల ఓబులెసు తదితరుల పాల్గొన్నారు.

## లక్షల డప్పుల వేల గొంతుల ప్రదర్శనను జయప్రదం చేయండి

### ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



**ఆత్మకూరు,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డప్పుల వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన హైద్రబాదులో ఫిబ్రవరి 7వతేది ఎల్బీ సేడియంలో జరుగుతుందని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమార్పీఎస్, ఎంఎసీ ్ప జాతీయ నాయకులు చిలుక రాబిన్‌సన్‌రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో లక్షల డప్పుల వేల గొంతుల ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టే భారీ ప్రదర్శనకు మాదిగలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఎస్సీ వర్గీకరణ సాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బాషపోగుల దరగయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.బుజ్జి, జిల్లా నాయకులు దేవసహాయం, నియోజకవర్గ కార్యదర్శి రామారావు, మండల అధ్యక్షులు వనామాల పుల్లయ్య, గౌరవ అధ్యక్షుడు శ్యామ్, మండల ప్రధాన కార్యదర్శి మిద్దెల వరదరాజులు, పట్టణ అధ్యక్షులు చిలుక ప్రేమ్‌కుమార్, మండల నాయకులు గంగాదరి రంగస్వామి, శేషందాసు, వెలుగోడు మండల అధ్యక్షులు ఇస్కాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ కేంద్రానికి స్థల పరిశీలన



**వెల్దుర్తి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** వెల్దుర్తికి చెందిన పారిశ్రామికవేత్త ప్రశాంత్‌కుమార్ తొగర్చేడు రహదారిలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు రూ.40లక్షల విలువ గల తనకున్న స్థలాన్ని ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఆ స్థలాన్ని ఆదివారం ఆర్ట్ లివింగ్ సంస్థ సీనియర్ ఉపాధ్యాయుడు డాక్టర్.వినోద్‌తో పాటు స్థల దాత ప్రశాంత్‌కుమార్ పరిశీలించారు.త్వరలోనే ఈ స్థలంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.దీంతో మెడిటేషన్,బ్రీతింగ్ వ్యాయామం,యోగా శిక్షణ చేయిసా ్తమన్నారు. బ్రీతింగ్ వ్యాయామంతో శ్వాసకోస వ్యాధులను దూరం చేసుకోవచ్చున్నారు.

## లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి-ఎమ్మార్పీఎస్



**వెల్దుర్తి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ అన్నారు.మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన ఈనెల 7న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్(మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 1994 జులై7న సౌపించి గత 30 సంవత్సరాలుగా ఎన్నో ఉద్యమాలు నడిపి,ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణకై నిరంతరం మంద క్రిష్ణ అన్న అడుగుజాడల్లో ఎమార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు నడిచామన్నారు.సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఇచ్చిన తీర్పును స్వాగతించామన్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తూ బిల్లును ఏపి,తెలంగాణ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇంకా అమలు చేయకుండా కాలాయాపన చేస్తున్నందున తమ అస్థిత్వాన్ని కాపాడుకునేందుకు ఫిబ్రవరి7న తలపెట్టిన ఈ కార్యమ్రానికి వెల్దుర్తి మండలం నుంచి వందలాది డప్పులతో తరలి రావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్రబజారు,మాజీ జడ్పీటిసి ఐజయ్య, నాయకంటి గిడ్డయ్య, జె.బజారు, దేవదానం, మోష, నారాయణ,పసుల బజారి, పరుశరాముడు, చంద్ర,శివరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కలలు సాకారం చేసుకునేందుకే ఎఫ్‌డిఐసితో అడుగులు

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కలలను సాకారం చేసుకునేందుక తమ అత్యంత గొప్ప ఎడిషన్‌ను తాజా ఫ్యాషన్ టూర్ పేరిట ఎఫ్‌డిసిఐతో కలిసి బ్లెండర్ ప్రైడ్ అడుగులు వేసిందని చీఫ్ మార్కెటింగ్ అధికారి కార్తీక్ మహేంద్ర పేర్కొన్నారు. ద వన్ అండ్ వన్లీ మార్గంగా మారడానికి మా కలలు సాకారం చేసుకునే దిశలో మరో సాహసోపేతమైన చర్యలు సూచిస్తుందన్నారు. ఎఫ్‌డిఐసితో కలిసి ప్రతి డిజైనర్ సెలబ్రేటిని తాము లోహరహితమైన రాజ్యాన్ని తయారుచేస్తామని ఇందులో ప్రపంచ ఫ్యాషన్ దిగ్గజాలు అనుభవాల ద్వారా ప్రేరణ పొందిన యువత వినయోగదారులకు పేరెన్నికగల వాటిపై ఆశ్చర్యానికి గురిచేసే కొత్త నగరాలకు తమ మార్గా న్ని వ్యాప్తి చేస్తుందన్నారు. ఎఫ్‌డి అనంతరం ఎఫ్‌డిసిఐ చైర్మన్ సునీల్ సేథి మాట్లాడుతూ రెండు శక్తివంతమైన కేంద్రాలు ఒకేచోటకు తీసుకువచ్చి ఫ్యాషన్ టూతో అనుసంధానం చేసినందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మా నిబద్దతను పెంచేందుకు దోహదపడుతుందని ఆయన తెలిపారు.

## వెల్దుర్తిలో అనాధలకు అల్పాహారం పంపిణీ

### -వెల్దుర్తిలో అన్న క్యాంటిన్‌ను ఏర్పాటుచేయండి..హెల్పింగ్‌హ్యాండ్స్..



**వెల్దుర్తి,ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** వెల్దుర్తి పట్టణంలోని అనాధలకు వారు నివాసముంటున్న ప్రదేశాలకే వెళ్లి హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు ఆదివారం అల్పాహారం అందజేశారు.ఈ సందర్భంగా ఇద్దరు నిరుపేద వృద్ధ మహిళలు మాట్లాడుతూ తమకు అన్నదానం చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తాము నివాసముంటున్న పూరి గుడిసె పై భాగం కూలేందుకు సిద్ధంగా ఉందని తమకు నీడ ఏర్పాటుచేయించాలని కోరగా సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడు వారికి హామీ ఇచ్చారు.మీకు ఉండేందుకు పూరి గుడిసెకు నీడ కల్పించేందుకు దాతలందరితో కలిసి ఏర్పాటుచేస్తామన్నారు.అల్పాహారం ఇచ్చిన ప్రతిసారి కొంత నగదు ఇస్తూ ఉండడం అలవాటు చేసుకున్నాడు స్వచ్ఛందసేవా సంస్థ నిర్వాహకులు వి.యం.హరిసింహానాయుడు.అయితే తన వంతుగా వారికి పూరి గుడిసె పై కప్పు ఏర్పాటుకు రూ.1500 విరాళం అందించాడు.దాతలు ముందుకు వచ్చి ఆ నిరుపేద వృద్ధ మహిళలకు అండగా నిలవాలని ఆశిద్దాం.--వెల్దుర్తిలో అన్న క్యాంటిన్‌ను ఏర్పాటుచేయాలి-హెల్పింగ్‌హా ్యండ్స్ మండల కేంద్రమైన వెల్దుర్తిలో అన్న క్యాంటిన్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేయాలని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు కోరారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన సొసైటీ కార్యాలయంలో మాట్లాడుతూ మండల కేంద్రమైన వెల్దుర్తికి కోడుమూరు,క్రిష్ణగిరి,బెతేంచర్ల,ఉలిందకొండ నుంచి ప్రజలు ఏదో ఒక పని నిమిత్తం వచ్చి వెళ్తుంటారు.ముఖ్యంగా రైతులు,రైతుకూలీలు,నిరుపేదలు ఎక్కువగా వచ్చి తమ పనులు చేసుకొని ఆకలికడపుతో టీ,బిస్కెట్లు తిని వెళ్తుంటారు.వారు భోజనంకు ఖర్చు చేస్తే రాను పోను చార్జ్‌లకు ఇబ్బందులు పడాల్సి వస్తున్నట్లు వాపోయారు.నిరుపేదలు,రైతులు,రైతుకూలీలకై అన్న క్యాంటిన్‌ను ఏర్పా టుచేయాలని ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధులు పత్తికొండ ఎమ్మెల్యే,కర్నూలు ఎంపి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరపున ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

## బొమ్మిరెడ్డిపల్లిలో ఘనంగా పామయ్యతాత తిరుణాల మహోత్సవం

### -నేడు అఖిల భారత ఒంగోలు జాతి కోడెల బండలాగుడు పోటీలు...



**వెల్దుర్తి, ఫిబ్రవరి2,ప్రభాతవార్త:** మండలంలోని బొమ్మిరెడ్డిపల్లిలో ఆదివారం పామయ్యతాత తిరుణాల మహోత్సవం అశేషభక్తజనుల నడుమ నిర్వహించారు.వేకువ జామున నుంచే ఆలయానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. జాతీయరహ దారి ప్రక్కన వెలసిన ఈ ఆలయం ఎదుట బొమ్మలు, తినుబండారాల అంగళ్లు వెలిశాయి. సాయంత్రం 6గంటల నుంచి శ్రీ సీతారాముల చెక్కభజన బృందం చే చెక్కభజన నిర్వహించారు. గ్రామపెద్దలు,ప్రజలు స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు జరిపించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఫిబ్రవరి3న సోమవారం పామయ్యతాత తిరుణాల సందర్భంగా అఖిల భారత ఒంగోలు జాతి కోడెల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు,కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీణ్,డాక్టర్.కెక్రిష్ణమోహన్‌లు హాజరవుతున్నారని జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు,మాజీ ఎంపిపి శైలజసుబ్బరాయుడులు అన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటిబహుమతి రూ.50వేలు,రెండోబహుమతి రూ.40వేలు, మూడోబహుమతి రూ.30వేలు,నాల్గవబహుమతి రూ.20వేలు, ఐదోబహుమతి రూ.10వేలు, ఆరోబహుమతి రూ.5వేలు బొమ్మిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు దాతలుగా ఉండి అందజేయనున్నామన్నారు.ఈ పోటీలలో పాల్గొనదలచిన వారుయం. రామాంజనేయులు (7981820071), కోదండపాణి(9502188282), యం.శ్రీనాథ్(9502447140), యం.జి.నాగరాజు (9676515456) అను వారి నెంబర్లకు సంప్రదించి 3న ఉదయం 10గంటలలోపు రూ.500 ఎంట్రీ ఫీజుతో పేరునమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామాంజనేయులు, కోదండపాణి, శ్రీనాథ్, నాగరాజు,భరత్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ శిఖరం..

:-మార్కండేయ స్వామి ఆలయ గోపుర శిఖర కలశ ప్రతిష్ఠాపన..
:-ఉత్సవాలకు హాజరైన ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి..





**కోసిగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** పద్మశాలి కులబాంధవులకు ఆరాధ్యదైవమైన శ్రీ మార్కండేయ స్వామి ఆలయంపై నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయ గోపుర శిఖర కలశప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు..ఆదివారం దేవాలయంలో నిర్వహించిన మార్కండేయ స్వామి జయంతిని పురస్కరించుకుని పలు పూజలు నిర్వహించారు.. ఆలయ కమిటీ అధ్యక్షులు యంగలి ఆంజినేయులు, జేరుబండి నరసింహులుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోపుర శిఖర కలశ ప్రతిష్టాపనను అత్యంత వైభవంగా నిర్వహించారు.. ముందుగా తెల్లవారు జాము 4 గంటలకే వేద పండింతులు గరుడాద్రి వెంకటసుబ్బయ్య శాస్త్రీ నేతృత్వంలో పూజారులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ శిఖరంపై కలశ ప్రతిష్టాపన భక్తి శ్రద్దలతో గావించారు.అనంతరం ప్రాణ ప్రతిష్ట, కలన్యాసం, అరుణహోమం, మూల మంత్ర హోమం, బలిహరణం, పూర్ణ్ణహుతి, కుంభాభిషేకం, మహా మంగళహారతులు గావించి విశేష పూజలు చేసారు..ఈ ఉత్సవాలకు మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి వైకాపా జిల్లా కార్యదర్శిమురళీ మోహన్‌రెడ్డితోకలసి హాజరై పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి వేదపండితులు పూర్తకుం భంతో ఆహ్వానం పలికారు.. స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయగా పూజారులు పుష్పఫలంలను అందించి అక్షింతలు వేసి ఆశీర్వాదించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డికి కమిటీ అధ్యక్షులు అంజినేయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి కేథారి గురుమూర్తి, రిటైర్డు డిఎంఅండ్‌హెచ్‌వోనరసింహులు, పద్మశాలి సంక్షేమ సంఘం రాయలసీమ జోన్ అధ్యక్షులు కొంగతి లక్ష్మీనారాయణ, నీలి లక్ష్మన్న స్వామి.నాయకులు ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల నాయకులు నాడిగేని నరసింహులు, బెట్టన్నగౌడ్, ఇల్లూరి ఆదినారాయణశెట్టి, నాడిగేనినాగరాజు, జగదీష్ స్వామి,దళవాయి మంగమ్మ, భీమక్క, కాంట్రాక్టర్ బసిరెడ్డి, నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనా న్నరు..

## రేపు కాశీవిశ్వేరస్వామి కళ్యాణం



**గోనెగండ్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** మండల కేం ద్రమైన గోనెగండ్లలోని వీవర్స్ కాలనీలోని కాశీనీలకంఠేశ్వరస్వామి దేవాలయం నందు రేపు (మంగళవారం) పార్వతీ, కాశీనీలకంఠేశ్వరస్వామికి కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పదకొండవ వార్సికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర వ్రహిస్తున్నారు. ఉదయం 9 గంటలకు నవగ్రహపూజ, నిర్మలాభిషేకం,10గంటలకు పంచామృ తిభిషేకం, అలంకరణ, మద్యహ్నం 12 గంటల కు స్వామి వారి కళ్యాణం, అనంతరం పల్లకోత్సవం,1గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హజరైస్వామి వారి కృపకు పార్థులు కావాలని కోరారు.

## ఏ గ్రేడ్ పీహెచ్‌సీ కొలిమిగుండ్ల పీహెచ్‌సీ




**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారులు ఏ గ్రేడ్ పీహెచ్‌సీగా గుర్తించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, సిబ్బంది, రోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు, ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకుని ఏ గ్రేడ్ పీహెచ్‌సీగా కొలిమిగుండ్ల వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అధికారులు గుర్తించినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు.

## కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు బడ్జెట్‌లో తీవ్ర అన్యాయం

సిపిఎం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కాపీల దగ్ధం



**ఆత్మకూరు,ఫిబ్రవరి02,ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపికి మళ్లీ మొండి చేయి చూపించిందని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.రణదీర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్ ఎదుట కేంద్ర బడ్జెట్ కాపీలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేకహోదా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి వంటి విభజన హామీలను పక్కన పెట్టిందన్నారు. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదన్నారు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్‌ఐటి, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్సిటి, కడపస్టీల్‌ప్లాంట్ వెనుకబడిన జిల్లాల నిధులు రాజదాని నిర్మాణానికి నిదుల ఊసేలేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512,50 కోట్లు కేటాయిస్తే ఈసారి రూ.5,936కోట్లు కేటాయించిందన్నారు. ఆంధ్రకు కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు పోరాటాలకు సిద్దం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామ్ నాయక్,సురేంద్ర,నాగేశ్వరరావు, వీరన్న, బాస్కర్, మాబాష, కిరణ్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## నైతిక మానవీయ విలువలు, పర్యావరణ విద్యపై పరీక్ష..

:-ఇంటర్ విద్యార్థులకు తప్పనిసరి పరీక్ష..



**కోసిగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నైతిక మానవీయ విలువలు, పర్యావరణ విద్య పై ఫిబ్రవరి 3వ తేదిన ఇంటర్మీడియెట్ బోర్డు ఆధ్వర్యంలో పరీక్షలు జరుగుతాయని కోసిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మిదేవి తెలిపారు..ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మిదేవి మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యా ర్థులందరూ ఈ పరీక్షలను తప్పకుండా రాయవలసి ఉంటుందన్నారు. అలాగే గత సంవత్సరాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి ఉండి, మానవీయ విలువలు నైతికత, పర్యావరణ విద్య పరీక్షలు రాయని వారు కూడా ఇదే కళాశాలలో చదివిన విద్యార్థులు ఈ కళాశాలలోనే ఈ పరీక్షలను ఇప్పుడైనా కూడా రాయవచ్చునని తెలిపారు..ప్రభుత్వ జూనియర్ కళాశాలలోమొదటి సంవత్సరం 219 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారన్నారు..ఈ పరీక్షలు సోమవారం ఉదయం 10 గంటల నుండిఒంటి గంట వరకు ఉంటుందని, విద్యార్థులకు రెండు పరీక్షలు తప్పనిసరి క్వాలిఫైయింగ్ సబ్జెక్టు అన్నారు..ఈ పరీక్ష రాయని పక్షంలోవిద్యార్థికి ఇంటర్మీడియట్ పరీక్ష పాస్ అయినట్లు ధృవీకరణ పత్రం ఇవ్వడం జరుగదన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించి విద్యార్థులకు తెలపాలని సూచించారు..

## దరఖాస్తులు చేసుకునే విధానంపై గీత కులాల వారికి అవగాహన



**నందికొట్కూరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** నియోజకవర్గంలో గీత కులాలలకు కేటాయించిన మద్యం దుకాణాలకు వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలి అనే అంశంపై నంద్యాల జిల్లో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సి.ఐ.రామాంజనేయులు అవగాహన సదస్సు నిర్వహించారు, ఆదివారం స్టేషన్‌లో జరిగిన సదస్సులో సి.ఐ. మాట్లాడుతు నందికొట్కూరు మున్సిపాల్టి, జూపాడుబంగ్లా మండలం పరిధిలో ఈడిగ కులస్తులకు రెండు మద్యం షాపులు, పగిడ్యాల మండలంలో గౌడ కులస్తులకు కేటాయించారని ఆయన తెలిపారు. ఒక్కోక్క అప్లికేషన్ ఫీజు రూ.2 లక్షలు, లైసెన్స్ ఫీజులో సగం మాత్రమే చెల్లించేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని, 2024-2025 సంవత్సరానికి రూ.18.33.334, 2025-2026 సంవత్సరానికి రూ,30.25.000లైసెన్స్ ఫీజుగా నిర్ణయించడమైందన్నారు. ఒక వ్యక్తి ఒక దుకాణానికి ఎన్ని దుకాణాలైన దరఖాస్తు చేసుకోవచ్చునని కాని ఒక దుకాణం మాతఅ్రమే కేటాయించడం జరుగుతుందని సి.ఐ.తెలిపారు. తప్పని సరిగా సంభంధిత అధికారుల నుండి కులదృవీకరణ పత్రం తీసుకొని జత చేయాలని తెలిపారు. ఎవరి ప్రలోభాలకు కాని బెదిరింపులకు భయపడకుండా స్వేచ్చగా దరఖాస్తులు చేసుకోవచ్చునని, పూర్తి సమాచారం కోరకు జిల్లా అధికారి చరవాణి 8008828467, సి.ఐ.9440902576 నెంబర్లకు సంప్రదించాలని సి.ఐ. తెలిపారు.

## శ్రీ సద్గురు తుమ్మిళ్ల వెంకట్రామిరెడ్డి తాత ఆరాధనోత్సవాలను చూసోద్దాం.. రండి

– 4న రథసప్తమి రోజున 38వ రాజయోగివర్యులు తాతార్యుల ఆరాధన



**కోడుమూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కోడుమూరు పట్టణంలో వెలసిన శ్రీశ్రీశ్రీ సద్గురు తుమ్మిళ్ల వెంకట్రామిరెడ్డి తాతార్యుల 38వ ఆరాధనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్త మండలి నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఈ ప్రాంతంలో వెలసిన తాతార్యుల ఉత్సవాలు ఇక్కడి వారంతా భక్తి శ్రద్దలతో స్వామిని దర్శించుకోవడంతో పాటు ఇక్కడ జరిగే ఉత్సవ కార్యక్రమాలల్లో కూడా పాల్గొంటూ తాతార్యుల ఆరాధనోత్సవ కార్యక్రమాలను తిలకిస్తారు. ప్రతి ఏటా రథసప్తమి రోజున జరిగే ఈ వేడుకలంటే కోడుమూరుతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలొచ్చి ఉత్సవాలను వీక్షించనున్నారు. స్వామి ఉత్సవాలు గత నెల 29వ రోజు నుంచే తాతార్యుల ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలల్లో భాగంగా 4వ తేదిన రతసప్తమి రోజున రాజయోగివరు ్యల ఆరాధనోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. అదే రోజున స్వామి రథోత్సవ వేడుకలను కూడా వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా ఇక్కడ జరిగే తాతార్యుల ఉత్సవాల వేడుకలకు జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు,డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి హజరై తాత సన్నిధిల్లో విశేషంగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా ఈ ఉత్సవాలకు హజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు తాత సన్నిధిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే రాత్రి సమయంలో ఆలయం చుట్టూ విద్యుత్ ద్వీపాలతో అలంకరించారు. ఈ ఉత్సవాలకు భక్తులు భారీగా తరలొచ్చి స్వామి కృపకు పాత్రులవ్వాలని నిర్వాహకులు తెలిపారు.

## ఉమ్మడి జిల్లాలల్లో ఉన్న బాలకార్మిక పాఠశాలలకు దిక్కెవరు ?

–మూత పడుతున్న పట్టించుకోని ఉన్నతాధికారులు
–నిధులు లేక అల్లాడిపోతున్న నిర్వాహకులు




**నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలలో ఉన్న బాలకార్మిక పాఠశాలలను పర్యవేక్షించాల్సిన అధికారులు ఎవరు ఉన్న వారి నిర్లక్ష్యం కారణంగా నిధులు లేక పాఠశలల సంఖ్య క్రమంగా తగ్గి పోతుండడంతో నిర్వాహాకులు తీవ్ర ఆంధోళన చెందుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో బాలకార్మిక పునరావాస సంస్థ ద్వారా 1996లో స్వచ్ఛంధ సంస్థల ద్వారా 93 బాలకార్మిక పాఠశాలలను ఏర్పాటు చేశారు. క్రమేనా అధికారుల నిర్లక్ష్యంతో అవి తగ్గి పోవడంతో కేవలం ఆరు పాఠశాలలు మాత్రమే నిధులు వచ్చేవి.పిల్లల స్టైపెండ్ కోసం నిర్వాహాకులు బ్యాంకులలో ఖాతాలు చేయించారు. అయితే ఇంత వరకు వారి ఖాతాలలో ఒక్క రూపాయి కూడా వేయలేదు. 2011 నుండి 2015 వరకు నిధులు రాకపోవడంతో కొన్ని స్వచ్ఛంధ సంస్థల నిర్వాహాకులు పాఠశాలలను మూసివేశారు. ప్రస్తుతం కర్నూలులో 2, నంద్యాలలో రెండు పాఠశాలలు మాత్రమే పని చేస్తున్నాయి. 2021 నుండి నిధులు రాక ఇంటి అద్దెలు, సిబ్బంది జీతాలు ఇవ్వలేక నిర్వాహాకుల అవస్థలు వర్ణణాతీతం. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉమ్మడి జిల్లాలలో బాలకార్మిక పాఠశాలలపై దృష్టిసారించి వాటిపై విచారణ చేసి నిధులు మంజూరు చేసి చిన్నారుల జీవితాలను కాపాడాలని పలు ప్రజా సంఘాలు చేశాయి. చిన్నారులకు రావలసిన 2006 నుండి 2025 వరకు స్టైపెండ్ వెంటనే నిధులు విడుదల చేయాలని, అలాగే నిర్వాహాకులకు నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని వారు కోరారు. చిన్నారులు కేంద్రాలు మూతపడి రోడ్డున పడుతున్న పట్టించుకోని సంభంధిత అధికారులు బాలకార్మిక కార్యాలయం సిబ్బందికి మాత్రం జీత భత్యాలు ఎలా వస్తున్నాయో బాలకార్మిక పునరావాస సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఏ ఇంచార్జికే తెలియాలని నిర్వాహాకులు వాపోతున్నారు.


## ఫిబ్రవరి 4న క్యాన్సర్‌పై అవగాహన సదస్సు




**నంద్యాల టెక్కె, 02 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 4వ తేదిన క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ తెలిపారు. నంద్యాల ఐఎంఏ, ఉదయానంద క్యాన్సర్ ఆస్పత్రి, నంద్యాల మహిళా వైద య్ విభాగం సమితి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల గురించి డాక్టర్ జి.రవికృష్ణ, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ భార్గవరెడ్డి, డాక్టర్ కల్పనలు కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. 4వ తేది మంగళవారం ఉదయం ఉదయానంద ఆస్పత్రి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందని ర్యాలీని మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం మున్సిపల్ టౌన్ హాలులో ప్రజా అవగాహన కరపత్రాల విడుదల, ఉదయానంద క్యాన్సర్ ఆస్పత్రి పింక్ బస్సులో క్యాన్సర్ ప్రాథమిక దశను గుర్తించే ఉచిత పాప్ స్మియర్ పరీక్షలతో పాటు ఇతర పరీక్షలు రాయితీ ధరలతో ఉంటాయని తెలిపారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. అదే రోజు సాయంత్రం రామకృష్ణ పీజీ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.


## దేవర ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోండి

:-మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్



**మంత్రాలయం,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఈనెల 4,5వ తారీఖులలో అనగా మంగళవారం,బుధవారం రోజుల్లో జరిగే మారెమ్మ దేవర ఉత్సవాలను గ్రామప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ గ్రామ ప్రజలను కోరారు.ఆదివారం మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో గ్రామ ఉపసర్పంచ్ గర్జి గోపినాథ్,ఎంపిటిసి హనుమంతు ఆధ్వర్యంలో ఎస్ఐను ఘనంగా సన్మానించారు.ముందుగా ఎస్ఐకు దుశ్శాలువా,పూలమాల వేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేవర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఎటువంటి ఘర్షణలు చేసుకోవద్దన్నారు.మద్యం విక్రయిస్తే సహించేది లేదన్నారు.గ్రామ ప్రజలు అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఈ ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కల్లుభీమయ్య, లక్ష్మయ్య, లక్ష్మిరెడ్డి,వెంకటేష్, ఇశ్రాయేలు,గర్జి నాగరాజు,నాగప్ప,సురేంద్ర,కురువ చంద్రప్ప, అడివప్ప, గురుమూర్తి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ విద్యకు ప్రాధన్యతపై ఏబివిపి హర్షం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** ఏబివిపి యూనియన్ బడ్జెట్ 2025లోనిఇ కార్యక్రమాలను స్వాగతిస్తూ విద్యా, వైద్య ఆరోగ్య రంగలకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధన్యతకు ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యుగంధర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లోడుతు బడ్జెట్‌లో విద్యశాఖకు రూ.1.28 కోట్లు కేటాయించడం ద్వారా భరత ప్రభుత్వఒం జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు ఇచ్చే ప్రాధాన్యతను తెలియపరిచిందన్నరు. విద్యార్థులలో సృజనత్మకతను ప్రోత్సాహించటం కొరకు అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను సుమారు 50 వేల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయాలని నిర్ణయించడం భారతీయ భాషాఅ పుస్తక యోజన ద్వారా ప్రాంతీయ బాషలను వ్యాప్తి చేయడం వంటి అంశాలు యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్దిని తెలియపరుస్తున్నదని ఆయన తెలిపారు. ఎడ్యుకేషన్లో కృత్రిమ మేధ(ఎ1)కేంద్రాల స్థాపన ద్వారా అభ్యాస విధానంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఐఐటి విస్తరణ మెడికల్ సీట్ల పెంపు ద్వర దేశ విద్యా వ్యవస్థ మరింత బలోపితం అవుతుందని, ప్రతి జిల్లాలో ఒక డే కేర్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు, అంగన్వాడీఈలను మరింత బలోపితం చేయడం కొరకు తగినన్ని నిధులు కేటాయించడం ద్వారా సురక్షితమైన ఆరోగ్యవంతమైన సమాజ సృష్టికి దోహాదం చేస్తుందని ఆయన తెలిపారు.

## శభాష్ రుద్రవరం ఆదర్శ పాఠశాల

–నువ్వే అందరికి ఆదర్శం
–ప్రైవేట్‌కు ధీటుగా ఈప్రభుత్వ ఆదర్శ పాఠశాల
–రంగం ఏదైనా సరే ప్రతే ్యక తర్ఫీదు ఇస్తున్న ఉపాధ్యాయ బృందం



**రుద్రవరం, ఫిబ్రవరి 2, ప్రభాతవార ్త:** ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కార్ప్స్ డైరెక్టర్ అదేశాల మేరకు నంద్యాల జిల్లా నందు ఎస్పీజీ స్కూల్‌లో ప్రపంచ చిత్తడి నేలల దినోత ్సవం సందర్భంగా ఆదివారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీల నందు జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో రుద్రవరం ఆదర్శపాఠశాల విద్యార్థులు సునీత, సంధ్య, మనోహర్‌లు పాల్గొన్నారు. ఈవ్యాసరచన పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని సునీతను శభాష్ అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ధీటుగా ఎం సునీత వ్యాసరచన పోటీల్లో బాగా రాసి మొదటిస్థానం కైవసం చేసుకోవడంతో మెమోంటో ప్రశంస పత్రాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందుకున్నారు. మొదటి స్థానం కైసం చేసుకున్న సునీతకు మంచి తర్ఫీదు ఇచ్చిన బాటనీ ఉపాధ్యాయుడు రాజు నారాయణ, లలిత, అలాగే విద్యార్థులను జాగ్రత్తగా వ్యాసరచన పోటీల సెంటర్‌కు తీసుకెళ్లిన అగ్రికల్చర్ ట్రైనర్ ఉపాధ్యాయురాలు జ్యోతి ప్రియను ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

## వాల్మీకి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

– సమస్యలపై జట్టుగా ఉండి పోరాటాలకు సిద్ధమవుదాం..!



**కోడుమూరు,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** జిల్లా స్థాయిలో ఉండే వాల్మీకుల ఉద్యోగులంతా ఆదివారం కోడుమూరులోని ఒక ప్రవైట్ పాఠశాలల్లో ఆత్మీయ సమ్మేళనమయ్యారు. ఆయా ప్రభుత్వ శాఖలల్లో పనిచేసే వాల్మీకీ ఉదో ్యగులంతా ఒక తాటికి చేరుకొని వారి స్నేహబావాలను ఒకరినొకరు పంచుకొని ఆనందించారు. అనంతరం వారంతా వాల్మీకుల సంక్షేమంపై ఉద్యోగులంతా కుల సమాజిక బాధ్యతగా తీసుకుంటే తప్ప జాతీ అభివృద్ధిని సాధించుకోలేమనే విషయంపై చర్చించుకున్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న ఇతర జాతుల వారంతా ఐక్యంగా ఉండి వారి సంక్షేమాలను చూసుకుంటున్నారని గుర్తుకు చేసుకున్నారు. అదే స్పూర్తి వాల్మీకులల్లో లేక పోవడం విచారింత తగ్గవిషయమన్నారు. అందుకే వాల్మీకుల ఉద్యోగులంతా సమిష్టిగా ఐక్యంగా ముందుకు వచ్చి జాతి సంక్షేమానికి బాటలు వేసుకుందామని పిలుపునిచ్చారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వాల్మీకులను ఎస్టీ జాబితాలో రాజకీయ పార్టీల నేతలకు సమస్యను గుర్తుకు చేసుకుంటారు తప్ప ఆ తరువాత వాల్మీకులను పట్టించుకోక పోవడం జరుగుతుందన్నారు. రాజకీయ నేతలకు వాల్మీకులను ఓట్ల కోసం వాడు కోవడం ఆ తరువాత ఒదిలేయడం చేస్తున్నారన్నారు. అందుకే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వాల్మీకులంటేే గుర్తుంచుకునే విధంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అదే విధంగా వాల్మీకులంతా ఒక తాటిపై రావాలంటే ముందుకు గ్రామ స్థాయి నుంచి వాల్మీకులను కదిలించే కార ్యక్రమాలకు పూనుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని సమావేశంలో వాల్మీకుల ఉద్యోగులంతా తీర్మాణం చేసుకున్నారు. అనంతరం వాల్మీకి ఉద్యోగుల సంఘంపై అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ శాఖల వాల్మీకి ఉద్యోగులు తిరుమల నాయుడు,నీలకంఠం,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభ్యున్నతికి సంఘాల ఏర్పాటు



**దేవనకొండ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** మత్స్యకారుల అభ్యున్నతికి మత్స్యకారుల సంఘాలు ఏర్పాటు చేయనున్నట్లు మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సంధ్యారాణి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ వై ఉమాదేవి,త్రీ-మెన్ కమిటీ సభ్యులుగా డి.ఎఫ్.సి.ఎస్ ఛైర్మన్ బి.ఎస్.నవీన్ కుమార్ పేర్కొన్నారు. దేవనకొండ మండలంలోని కరివేముల గ్రామం నల్లచెరువులో నూతన మత్స ్యసహకార సంఘం ఏర్పాటు చేయడానికి గ్రామ పరిధిలోని మత్స్యకారులకు ఐదురకాల నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించేందుకు నిరంతరం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. మత్స్యకారులంతా ఐకమత్యంతో ఉండి,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రంగమ్మ మరిది శ్రీనివాసులు,మత్స్యశాఖ అధికారులు రామన్న, చంద్రయ్య, అరుణ క్రాంతి, కోఆపరేటివ్ అధికారులు వెంకట సుబ్బయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 4న ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

**ఆలూరు,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ది సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఈ నెల 4వ తేదీన జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్‌రాజ్‌కుమార్,కళాశాల ప్రిన్సిపల్ రమాదేవిలు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో క్రెడిట్ యాక్సెస్,గ్రామీన్ లిమిటెడ్,సన్‌కిసాన్ అగ్రి కో కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలో హాజరయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్,ఏదైనా డిగ్రీ చదివి 18-35సం॥ల వయసులోపు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈ జాబ్‌మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు రూ.15వేల నుండి రూ.20వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం 9010003732ను సంప్రదించాలన్నారు.

# 'పది' పై.. ఫోకస్..!

- వంద శాతం ఫలితాలే లక్ష్యం..
- విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకే వందరోజుల కార్యచరణ..
- ఆదివారంతో పాటు సెలవు రోజుల్లో కూడా బోధన తరగతులు..
- సెలవు రోజుల్లో కూడా పది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం..
- హెచ్‌ఎంల పర్యవేక్షణలో ప్రత్యేక తరగతులు..



**"విద్యార్థులకు పరీక్షలు అంటే ఉన్న భయాన్ని పోగొట్టడానికి, మంచి పనితీరు కనబరిచి, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేందుకు ప్రభుత్వం పదివిద్యార్థులపై ప్రత్యేకమైన ఫోకస్‌ను పెట్టింది..పదిలో వంద శాతం ఫలితాలే లక్ష్యంగా గురి పెట్టి వారిని పరీక్షలకు సిద్ధం చేసేలా వంద రోజులకార్యచరణ ప్రణాళికను రూపొందించింది.. మార్చి నెలలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఫలితాలను సాధించడానికి100 రోజుల కార్యాచరణ ప్రణాళికను విద్యాశాఖ అధికారులు అమలు చేస్తున్నారు"..**

**కోసిగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

పదవ తరగతి విద్యార్థులలో పబ్లిక్ పరీక్షల గురించి భయాన్ని తగ్గించడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎస్‌సిఈఆర్‌టి వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది..ముఖ్యంగా మార్చి పరీక్షలపై ఫోకస్, సమర్ధవంతమైన ప్రిపిరేషన్ కోసం ఈ ప్లాన్‌రూపొందించారు..ఈ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విద్యార్థులు ఎంతగానో ఉపయోగపడుతుంది..ఈ కార్యాచరణ ప్రణాళిక ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల మీద వ్యక్తిగత శ్రద్ద పెడుతారు..ఇందువల్ల నెమ్మదిగా నేర్చుకునే వారిని పరీక్షలకు తయారు చేయడానికి ఉపాధ్యాయులకు తగినంత సమయం ఉంటుంది..ఈ ప్రణాళిక అమలుకు అదనపు తరగతులను నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు.. సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయడానికి, ప్రశ్నలను రెగ్యులర్ ప్రాక్టీస్ చేయడానికి, అదనపు తరగతులు ఉపయోగపడుతాయి..జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 20, జెడ్‌పి, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలు 300, మున్సిపల్ ఉన నత పాఠశాలలు 8, ఎపిఎంఎస్ హైస్కూల్‌లు 13, కేజీబివి పాఠశాలలు 9 నడుస్తున్నాయి..ఈ ఏడాది సుమారు 15 వేల మంది దాకా విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు.. సాధారణ పని దినాలలో పదో తరగతి విద్యార్థులకు ఉదయం 8 గంటలకే పాఠశాలలు ప్రారంభమవుతాయి.. వీరు సాయంకాలం 5 గంటల వరకు పాఠశాలల్లో ఉండాల్సి ఉంటుంది.. అలాగే ఆదివారం ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 1.15 నుంచి సాయంకాలం 4 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు.. పదవ తరగతి విద్యార్థులకు ఈ సందర్భంగా ఆదివారం కూడా మధ్యాహ్నం భోజనాన్ని అందజేసారు..రెండో శనివారం, సెలవు రోజుల్లో కూడా ప్రత్యేక బోధన కార్యక్రమం కొనసాగుతుంది.. ఈ విధానం విద్యార్థులకు పరీక్షలు అంటే ఉన్న భయం పోగొట్టడానికి, మంచి పనితీరు కనపరిచి, ఆత్మ విశ్వాసాన్ని పెంచేందుకు సహాయ పడుతుంది.. ఆదివారంతో సహ రోజు వారిగ తరగతి పరీక్షలు నిర్వహిస్తారు..విద్యార్థుల మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఫలితాలను సాధించాలని నిర్దేశించారు.. అందరు సబ్జెక్టు టీచర్లు ఈ టైమ్‌లో స్లిప్ టెస్ట్‌లను నిర్వహించాలి.. ఈ పరీక్షలను తప్పనిసరిగా మూల్యాంకనం చేసి తప్పో ఒప్పులను విద్యార్థులతో చర్చించాలి.. ఉపాధ్యాయులు మునుపటి రోజు స్లిప్ పరీక్ష జవాబు పత్రాలను విశ్లేషించాలి.. ఈ సెషన్‌లో నెమ్మదిగా నేర్చుకునే వారికి అసైన్‌మెంట్‌లు ఉంటాయి.. ఈ కార్యాచరణ ప్రణాళికను సజావుగా అమలు చేయడానికి ప్రధానోపాధ్యాయులు తప్పని సరిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది..అన్ని తరగతులు సమానంగా, ఇతర తరగతులకు ఎటువంటి అంతరాయాలు లేకుండా సాధారణ పాఠశాల టైమ్‌టేబుల్‌కు అవసరమైన సర్దుబాటు చేయాలి.. ఆదివారం తరగతులను అవసరమైన అన్ని జాగ్రత్తలతో నిర్వహించాలి.. బాలికల భద్రతకు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి..విద్యార్థులందరూ వెళ్లే వరకు సబ్జెక్టు టీచర్లు అక్కడే ఉండి చూసుకోవాల్సి ఉంటుంది.. ఆదివారం మధ్యాహ్న భోజనం, పిల్లల భద్రతకుఏర్పాట్ల కోసం పూర్తి షెడ్యూల్‌ను తల్లిదండ్రులకు ముందుగానే తెలియజేయాలి..

## విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలలు పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టండి

**నంద్యాల, పిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ అదేశాలననుసరించి విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియిను పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు రాజకుమారి విద్యావాఖాదికారులను అదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాల్లో పాఠశాలల పునర్ వ్యవస్థీకరణపై సమీక్ష నిర్వహించారు. ఇందులో డిఈఓ జనార్ధనరెడ్డి మండల విద్యాశాఖాదికారులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ కారణంగా ఏ ఒక్క విద్యార్థీ నష్టపోకుండా విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఉపాద్యాయులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా అందరికీ అమోదయోగ్యమైన పద్దితిలో ప్రభుత్వ అదేశాలకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీ కరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు రాక పోకలు,సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఉపాద్యాములకు కూడా అందుబాటులో ఉన్న భవనాలు ఇతర మౌళిక వసతులు వృదా కకాఉండా వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగము చేసుకొనే విదముగా పునర్ వ్యవస్థీకరణను నిర్వహించాలని కలెక్టరు అదేశించారు.



## మహిళ అదృశ్యం కేసు నమోదు

**మంత్రాలయం,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్‌లో ఓమహిళ అదృశ్యమైన కేసు నమోదైనట్లు మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు ఎమ్మిగనూరులోని శాంతినగర్‌కు చెందిన షేక్ రఫిక్,షేక్ షంషాన్ అనే ఇద్దరు దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి మండల పరిధిలోని సూగూరు గ్రామంలో మారెమ్మ దేవర సందర్భంగా వారి జీవనాధారమైన రంగులరాట్నం వేయుటకు ఫిబ్రవరి 1వ తారీఖున అనగా శనివారం సూగూరు గ్రామం వచ్చినట్లు తెలిపారు. అయితే అదే రోజున నాభార్య, మాఅమ్మలు కొద్దిపాటి ఘర ్షణ చేసుకున్నట్లు పేర్కొన్నారు. మనస్థాపం చె ందిన నాభార్య మాకు చెప్పకుండా తప్పిపోయినట్లు తెలియజేశారు. కావున నాభార్యను వెతికి మాకు అప్పగించాలని భర్త షేక్ రఫిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మద్యం షాపు టెండర్‌పై ఈడిగలకు అవగాహన

**- ఎక్సైజ్ సిఐ విజయ్‌కుమార్**



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్తః**

ఆళ్లగడ్డ ఎక్సైజ్ స్టేషన్ నందు ప్రభుత్వం ఈడిగ కులస్థులగకు ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలో కేటాయింపబడిన మద్యంషాపు టెండర్ గురించి ఈడిగ కులస్థులతో ఆదివారం ఎక్సైజ్ సిఐ విజయకుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ టెండర్ వేసే విధానంపై అందరు అవగాహన కలిగి ఉండాలన్నారు. కుల ధృవీకరణ పత్రం టెండర్ వేసే విధానం అన్నివిషయాలపై వారికి అవగాహన కల్పించారు. షాపును 50 శాతం మాత్రమే లైసెన్స్ ఫీజు వసూలుచేయబడుతుందన్నారు. ఈఅవకాశాన్ని ఈడిగ కులస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కొలనుభారతి క్షేత్రంలో ఉచిత వైద్యశిబిరం



**కొత్తపల్లె, ఫిబ్రవరి 2, ప్రభాతవార్తః**

కొలనుభారతి క్షేత్రంలో వసంతపంచమి సందర్భంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనం కోసం వరుసలో వేచివున్న శివపురం గ్రామానికి చెందిన అరుణ అనే మహిళ సృహాతప్పి పడిపోవడంతో వెంటనే వైద్యసిబ్బంది డా.విజేంద్ర ఆధ ్వర్యంలో 108 వాహనంలోకి ఎక్కించి సెలెన్స్ బాటిల్స్ పెట్టి చికిత్సలు అందించారు.ఆమెపరిస్థితి మెరుగుపడేవరకు వైద్యసిబ్బంది దగ్గరుండి చికిత్స అందించి క్షేమంగా ఇంటికి చేర్చారు.

## చిరువ్యాపారులను శక్తివంతం చేసేందుకే

**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్తః** దేశవ్యాప్తంగా ఉన్నటువంటి చిరు వ్యాపారులను ఈ కామర్స్ దా ్వరా శక్తివంతం చేసేందుకే అమెజాన్ ప్రధాన లక్ష్యమని అమోజాన్ ఇండియా సెల్లింగ్ పార్ట్నర్ సర్వీసెస్ డైరెక్టర్ అమిత్ నందా తెలిపారు. ది ఖోగే తో బి శోగె ప్రచారాన్ని ప్రారంభించిందని తెలపడానికి తమకేంతో గర్వంగా ఉందన్నారు. ఒక కొత్త బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇందులో మూడు సృజనాత్మక హాస్యభరితమైన వాణిజ్య భరితమైన ప్రకటనలు ఉన్నాయన్నారు. ప్రతిఒక్కటి విక్రతలు తమ ఉత్పత్తులను ప్రొత్సహించడానికి విక్రయించడానికి అసాధారణ మార్గాలు తీసుకునే విభిన్న దృశ్యాన్ని చూపుతూ వాటి ప్రయోజనాలను హైలెట్ చేస్తుందన్నారు. ఈ వ్యాపారాలు వారి వ్యాపార అంశాలను సాధించడంలో డిజిటల్ అర్థికవ్యవస్థలో విజయవంతం సాధించడంలో తాము సహాయం చేయడానికి సిద్దంగా ఉన్నామని ఆయన తెలిపారు.

## ఉచిత ఇసుక కోసం నిబంధనలు పాటించాలి-సీఐ గంగాధర్

**- మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు**

**గోనెగండ్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**



ఉచిత ఇసుక కోసం తవ్వకాలు,రవాణా లలో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ గంగాధర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఉచిత ఇసుక కావాల్సినవారు ఆయా గ్రామ సచివాలయం దగ్గరకు వెళ్లి పంచాయతీ కార్యదర్శితో ఇసుక అవసరంను తెలియజేసి లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలని అందులో రవాణా వాహనం నెంబరు,డ్రైవర్ వివరాలు, ఎక్కడి నుంచి ఇసుకను తీసుకువెళ్లేది,ఎన్నిట్రిప్పులు కావాలో తదితర వివరాలు వ్రాయించుకోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అందజేయాలన్నారు. అలాగే గ్రామ పరిసరాలలోని వాగులు,వంకలలోని ఇసుకను సొంత అవసరాలకు తీసుకువెళ్లాలంటే మనుషులతో మాత్రమే తొడించి తీసుకువెళ్లాలన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపరాదని అన్నారు. వాహన తనిఖీ నిర్వహించి వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని అన్నారు. విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించడం,హెల్మెట్ లేకున్న,లైసెన్స్ లేకున్న,సంబంధిత పత్రాలు చూపకున్న ఎమ్ వీ కేసులు నమోదు చేయబడునని అన్నారు. గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర ్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమం జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ గంగాధర్ కోరారు.

## బీమా రంగంలో వంద శాతం ఎఫ్‌డీఐ నష్టదాయకం..

**- సమ్మెకైనా మేము వెనకాడం**

**- ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ఆదోని బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి పి.ఎస్.రవిబాబు**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి02, ప్రభాతవార్త;**



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన మేరకు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పరిమితిని 74 శాతం నుంచి 100 శాతంకు పెంచడం బీమా రంగానికి, పాలసీదారులకు మేలు చేయదని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ఆదోని బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి పి.ఎస్.రవిబాబు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వంద శాతం ఎఫ్‌డీఐ అంటే అర్థం స్వదేశీ భాగస్వామి కంపెనీ లేకుండానే ఒక విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీ భారతదేశంలో నేరుగా ఏర్పాటు కావడం అని చెప్పారు. ఇదే జరిగితే భారతదేశంలో 1956కు ముందు పాలసీదారులను ముంచేసిన మోసాలు పునరావృత్తమవుతాయని, గ్రామీణ ప్రాంతాలకు కూడా బీమా రక్షణ విస్తరింపజేసి, పాలసీదారులకు చెల్లింపులు బాధ్యతగానూ, సకాలంలోనూ చేస్తూ దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసీని పరోక్షంగా ఈ నిర్ణయం దెబ్బతీస్తుందన్నారు. ప్రస్తుతం 74 శాతం పరిమితి ఉన్న ఈ పరిస్థితిలో కూడా కొత్తగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆ మేరకు కూడా వచ్చింది లేదని, ఉపాధి అవకాశల్ని సృష్టించింది లేదని, బీమా రక్షణను గ్రామీణ ప్రాంతాలకు అదనంగా విస్తరించింది లేదని, దేశాభివృద్ధికి సహకారం అందించింది లేదన్నారు. ఎందుకు వంద శాతం ఎఫ్‌డీఐని అనుమతిస్తున్నారు. ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఐఈఏ) ఆధ్వర్యంలో ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో బీమా రంగంలో ఎఫ్‌డీఐ పెంచుతూ బీమా చట్ట సవరణ బిల్లు తీసుకొచ్చే అవకాశం ఉందని మేము భావిస్తున్నామన్నారు. అదే జరిగితే మేము సమ్మకైనా వెనుకాడబోమని చెప్పారు.

## ప్రారంభానికి నోచుకోని విద్యుత్ సబ్‌స్టేషన్

**- రూ.4 కోట్లతో సబ్‌స్టేషన్ నిర్మాణం**

**- రైతుల విద్యుత్ కష్టాలు తీరేనా.. అధికారులు నిర్లక్ష్యం వీడేనా**




**సూగూరు(మంత్రాలయం),ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:**

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న రైతుల,ప్రజల తాగు,సాగునీటి విద్యుత్ కష్టాలు తీర్చేందుకు మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ప్రభుత్వం నూతనంగా 33-11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిరి ్మంచింది.1.5 ఎకరముల విస్తీర్ణంలోసుమారు రూ.4 కోట్లతో ఈ సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. ఈనిర్మాణ పనులను మార్చి 13వ తారీఖు 2024 సం.లో అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటికే ఈ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు దాదాపు పూర్తికాగా అధికారుల నిర్యక్ష్యం కారణంగా ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఈ గ్రామంలో విత్యుత్‌పోల్ ్స వేస్తుండగా గ్రామానికి చెందిన ఓరైతు అడ్డుకున్నారు. ఇప్పటివరకు ఆరైతు సమస్యను అధికారులు పరిష్కరించకపోవడంతోనే ఈ సబ్‌స్టేషన్ ప్రారంభానికి నోచుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణంతో మండల పరిధిలోని మాధవరం,చెట్నహళ్ళి,సూగూరు,బూదూరు,వగరూరు,వి.తిమ్మాపురం,రచ్చుమర్రి,సుంకేశ్వరి గ్రామాలకు తాగు,సాగునీటికి విద్యుత్ కష్టాలు తీరనున్నాయి. ఈ నిర్మాణ పనులు ప్రారంభించి సుమారు సంవత ్సర కాలం కావస్తున్నా నేటికికూడా సబ్‌స్టేషన్ ప్రజలకు అందుబాటులోకి రాలేదు. కేవలం అధికారులనిర్లక్ష్యం కారణంగా విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభానికి నోచుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు,రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఏడిఈ సురేష్‌ను ప్రభాతవార్త ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

## ప్రశాంతంగా.. ఎన్‌సీసీ పరీక్షలు

**బనగానపల్లె, ఫిబ్రవరి2, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణం గుత్తిరోడ్డులోని నెహ్రూ హైస్కూల్ ప్రాంగణంలో ఎన్‌సీసీ ఏ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఇందులో 115 ఎన్‌సీసీ కా ్యండెట్స్‌కు గాను 109 మంది క్యాండెట్స్ హాజరయా ్యరు. 28 ఆంధ్ర బెటాలియన్ జేసీవో జస్తార్ సింగ్ వన్ ఆంధ్ర మెడికల్ కంపెనీ చీఫ్ ఆఫీసర్ ఆధ్వర ్యంలో ఈ పరీక్షలు నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను కర్నూలు గ్రూప్ కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ హైస్కూల్ కరస్పాండెంట్ కమల్ తేజారెడ్డి కమాండర్‌ను కలిసి సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా కమాండర్ మాట్లాడుతూ నేటి భారతావనికి నిజాయితీ గల ఆరోగ ్యవంతమైన యువత దేశానికి అవసరమని తెలియజేశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ నాయక్ రాజీవ్ కుమార్, 9ఆం ధ్ర గర్ల్స్ బెటాలియన్‌కు చెందిన నాయకులు షెబిన్ మరియు నెహ్రూ హైస్కూల్ అసోసియేట్ ఎంసీ ఆఫీసర్ నాగరాజు మరియు నాగస్వామి, కోవెలకుంట్ల జ్యోతి హైస్కూల్ ఎన్‌సీసీ ఆఫీసర్ మహేంద్ర మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ నెల 6న హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు రాక..

**: న్యాయ శాఖా మరియు మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల, పిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి**

త్వరితగతిన కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్బంగా ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అనువైన భవనాన్ని ఎంపిక చేసేందుకు ఈ నెల 6 వ తేదీన హైకోర్టు జడ్జిల బృందం కర్నూలుకు వస్తున్నట్టు మంత్రి ఫరూక్ చెప్పారు. కర్నూలు మండలం దిన్నె దేవరపాడు వద్ద ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ కు చెందిన భవనాన్ని బృందం పరిశీలించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. బెంచ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి ఫరూక్ వెల్లడించారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి02, ప్రభాతవార్త;**

స్థానిక అమరావతి ఇంటర్నేషనల్ పాఠశాలో రైసింగ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జోనల్ స్థాయి పరీక్షా పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు కరస్పాండెంట్ రామకృష్ణ, మిల్టన్ స్కూల్ వెంకటేష్, రైసింగ్ నాలెడ్జ్ ఎండీ రవీంద్రరాజు చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ఆదోని రైసింగ్ మేనేజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ ట్రైనర్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయని వారు చెప్పారు. విద్యార్థులు చదువులో రాణించేందుకు మంచి నాలెడ్జ్‌ను పొందేందుకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకోలని సూచించారు.

## స్వయం ఉపాధి పథకాల కొరకు ధరఖాస్తు చేసుకోండి

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కరూ ్నలు జిల్లా కల్లూరు మండలంలోని వెనకబడిన కులాలు (బిసి), ఆర్థికంగా వెకనబడిన తరగతులు ( ఈబిసి/ఈడబ్ల్యుఎస్) మరియు కాపు కులాలకు చెందిన 21 నుండి 60 సంవత ్సరాల మధ్య వయుసుగల వారు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను స్వయం ఉపాధి పథకాలకొరకు 7వతేది వరకు అన్‌లైన్‌లో హెచ్‌టిటిపిఎస్ః// ఏపీఓబిఎంఎంఎస్. ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్/పోర్టల్ నందు ధరఖాస్తు చేసుకోవాలని వివరాలకు సంబంధిత గ్రామ సచివాలయల యందు సంప్రదించాలని ఏపీడిఓ నాగశేషాచలరెడ్డి తెలిపారు.